# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 24 నవంబర్ 2023 | FRIDAY, NOVEMBER 24, 2023 | RAJANNA SIRCILLA | పేజీలు : 12 PAGES


# కేసీఆర్ ప్రభుత్వాన్ని కాపాడుకుందాం

- బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం
- ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం
- కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే గోసపడుతాం
- వేములవాడలో ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి



వేములవాడ : 12వ వార్డులో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీనరసింహారావు, పక్కన మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి

'బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకొని.. కేసీఆర్ ప్రభుత్వాన్ని కాపాడుకుందాం.. మరోసారి అధికారంలో వచ్చిన తర్వాత ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం.. ఒక వేళ కాంగ్రెస్, బీజేపీకి అవకాశమిస్తే గోసపడుతాం'.. అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన వేములవాడ పట్టణంలోని 12వ వార్డులో ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

- వేములవాడ, నవంబర్ 23

..12లో



## కాంగ్రెసోళ్లు ఏ ముఖం పెట్టుకుని వస్తున్రు?

నాడు కాంగ్రెసోళ్ల కరెంటు సక్కగ ఇయ్యలె. నీళ్లియ్యలె. ఎరువులు ఇయ్యలె. ఎంత గోస పడ్డం. అచ్చీరానీ కరెంట్ కోసం రాత్రనకా, పొద్దనక తిండితిప్పలు లేక పొలంకాడనే సచ్చినం. ఇచ్చిన కరెంటుతో రెండు దొయ్యలన్న పారలే. నాలుగెకరాలుంటే ఎకరంలో వేసిన పంట చేతికి రాలే. ఆ రోజులను ఎట్ల మరిచిపోతం? రైతు ఉసురు ఊరికేపోతదా..? పదేండ్ల సంది జాడలేనోళ్లు మళ్ల ఏ ముఖం పెట్టుకోని వత్తన్రు? ఇంకా మూడు గంటలే ఇత్తమని చెప్తున్రు? 10హెచ్‌పీ కరెంటు మోటరు పెట్టుకోమంటున్రు? ఎక్కన్నుంచి తేవాలె లచ్చ రూపాయలు? మీ ఇంట్ల కెళ్లి ఇత్తరా? పెద్ద మోటర్ పెట్టినా ఏం ఫాయిదా? ఐదు హెచ్‌పీ మోటరు పెడితెనే బోరు సన్నగా పోత్తంది. ఇంకా పెద్ద మోటర్ పెడితే నీళ్లేడినుంచి అత్తయ్. అందరు ఒకేసారి కరెంటు పెడితే ట్రాన్స్‌ఫార్మర్లు, మోటర్లు ఉంటయా..? నాడు ఇచ్చిన కరెంటు సక్కగ లేక ఎన్నిసార్లు మోటర్లు కాలిపోయినయో లెక్కేలేదాయో? వడ్లమ్మిన పైసలన్నీ మోటర్లకే పెడ్తిమి. మమ్మల్ని కష్టపెట్టినందుకే కాంగ్రెస్‌ను వద్దనుకుని కేసీఆర్‌ను తెచ్చుకున్నం. తెలంగాణ వచ్చినంక మంచిగున్నం. కడుపునిండా వత్తున్న కరెంటుతో పంటలన్నీ పచ్చగైనయ్. ఇంత మంచిగుండంగా కాంగ్రెసోళ్లను నమ్ముతమా..? కేసీఆర్ సారునే మళ్లీ గెలిపించుకుంటం. ఆయన వత్తేనే మా బతుకులు మంచిగుంటయ్.

- గట్టెపల్లి శంకర్, రైతు సర్దాపూర్ (రాజన్న సిరిసిల్ల)

మధ్యపేజీలో..

# కాంగ్రెస్ పాలనే దరిద్రం

## నమ్మితే మళ్లీ పాత రోజులే

'కాంగ్రెస్ పాలనే దరిద్రం. యాభై ఏండ్లకు పైగా అధికారంలో ఉన్నా చేసిందేమీ లేదు. నాడు అన్నదాతను గోస పెట్టింది. కరెంట్ సక్కగియ్యలె. నీళ్లియ్యలె. కండ్ల ముందే పంటలు ఎండుతున్నా పట్టించుకోలె. ఆఖరుకు రైతు అప్పుల బాధతో సచ్చిపోయినా పట్టించుకోలె. ఇప్పుడు మళ్లీ మాయమాటలు చెబుతూ వస్తున్నది. అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదు గానీ, ఝూటా మాటలతో పరేషాన్ చేస్తున్నది. అన్నదాతలపై కుట్రలు చేస్తున్నది. 24 గంటలు మంచిగున్న కరెంట్‌ను తీసేసి 3 గంటలు ఇస్తదట. అట్లయితే మళ్లీ పాతరోజులే వస్తయి. మా బతుకులు ఆగమైతయి' అని జిల్లా రైతులు భగ్గుమంటున్నారు. కాంగ్రెస్ మోటర్లకు మీటర్లు పెట్టే కుట్రలు చేస్తున్నదని, నమ్మితే రాష్ట్రం అంధకారం అవుతుందని హెచ్చరిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి ఓట్లతో బుద్ధి చెబుతామని స్పష్టం చేస్తున్నారు. ఎవుసాన్ని పండుగలా మార్చి, తమ గోస తీర్చిన కేసీఆర్‌ను మరోసారి గెలిపించుకుంటామని చెబుతున్నారు.

-రాజన్న సిరిసిల్ల, నవంబర్ 23 (నమస్తే తెలంగాణ)

..12లో

- 24గంటల కరెంట్ తీసేస్తరు.. మూడు గంటలే ఇస్తరు
- అది ఎప్పడిస్తరో తెల్వదు
- 10 హెచ్‌పీ మోటర్లతో బతుకులు ఆగమే
- మోటర్లకు మీటర్లు పెడుతరు.. నిండా ముంచుతరు
- ఈ ఎన్నికల్లో ఆ పార్టీని తరిమికొడుతం
- కరెంటిచ్చిన కేసీఆర్‌కే మద్దతిస్తం
- స్పష్టం చేసిన జిల్లా రైతులు



## అబద్ధాల 'ఆది'ని ఎవరూ నమ్మరు

- బీఆర్ఎస్ అభ్యర్థి 'చల్మెడ'ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- డివిజన్‌స్థాయి ఆటో కార్మికులతో సమావేశంలో ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు

.. 12లో



వేములవాడ : ఆటో కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు, పక్కన చల్మెడ

# ధరణి పోతే అరిగోసే

## పాత వ్యవస్థతో పరేషానే

- మళ్లీ పైరవీలు, లంచాలు
- భూములకు భద్రత ఉండదు
- యజమానులు, కౌలుదారులకు గొడవలే
- కాంగ్రెస్ కుట్రలపై భగ్గుమంటున్న అన్నదాతలు
- ఆ పార్టీకి బుద్ధి చెబుతామని హెచ్చరిక

మధ్యపేజీలో..

'కాంగ్రెస్ ధరణిని బంగాళాఖాతంలో వేస్తమని మ్యానిఫెస్టోలో పెట్టింది. అదే జరిగితే పాత కథే పునరావృతమైతది. మళ్లీ పైరవీకారులు, లంచగొండులు, దళారుల దందా రాజ్యమేలుతది. భూములకు భద్రత ఉండదు. పైసలు ఇవ్వనిదే ఏ ఫైలూ ముందుకు కదలదు. లంచమిస్తే భూ రికార్డులు మారుతయ్. ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో గొడవలు మొదలైతయ్' అని జిల్లా అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారంలోకి రాక ముందే కాంగ్రెస్ చేస్తున్న కుట్రలపై మండిపడుతున్నారు. ధరణి పోతే అరిగోస తప్పదని, నాడు పట్వారీ, వీఆర్వో వ్యవస్థలతో ఆగమైన రోజులను గుర్తు చేస్తున్నారు. ధరణిని కాంగ్రెస్ రద్దు చేయడం కాదు.. తామే వారిని రద్దు చేస్తామని తేల్చి చెబుతున్నారు.

-రాజన్న సిరిసిల్ల, నవంబర్ 23 (నమస్తే తెలంగాణ)

## రెండేళ్లు తిరిగినా కాని పని.. రెండు గంటల్ల అయింది

నాడు పట్వారీ వ్యవస్థతో బేజారైనం. ఊళ్లలో గట్టు పంచాయితీలు పెట్టింది పట్వారీలే. అప్పట్ల అమాయక రైతుల భూములను బడా సేట్ల పేర్ల మీదకు బదలాయించిన్రు. అది తెల్వక రైతులు అరిగోస పడ్డరు. తహసీల్ ఆఫీసుకుపోతే తప్ప భూముల వివరాలు తెలికపోయింటేండె. మాకు అనుపురంలో ఆరెకరాల భూమి ఉన్నది. మా తాతల పేరిట ఉన్న భూమి నాపొంటి జెయ్యమంటే పట్వారీలు పట్టించుకోలె. అసలే మా భూములు మధ్య మానేరు ప్రాజెక్టులో ముంపునకు గురైపోయినయి. ఉన్న భూమి పేరు మార్పు కోసం రెండేళ్లు తిరిగినం. అప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉండే. ఆఫీసుల్లో పనులు కావాలన్నా పైసలే. తెలంగాణ ప్రభుత్వం వచ్చినంక ధరణి తెచ్చిందని తెలుసుకొన్న. మీ సేవకుపోయి దరఖాస్తు పెట్టుకున్న. రెండు గంటల్ల నా పొంటి పట్టా అయింది. అద్ద గంటలనే సార్లు నాకు పట్టాపాసు బుక్ ఇచ్చిన్రు. కాంగ్రెసోళ్లకు అవకాశమిస్తే పట్వారీల వ్యవస్థనే వస్తది. అది మాకు వద్దే వద్దు. ధరణి మంచిగున్నది. కేసీఆర్ సారునే మళ్ల గెలిపించుకుంటం.

-వనపట్ల రాజిరెడ్డి, రైతు అనుపురం (రాజన్న సిరిసిల్ల)



# ప్రగతిని చూసి పట్టంకట్టండి



ఇల్లంతకుంట : వల్లంపట్లలో ప్రచార రథం పైనుంచి మాట్లాడుతున్న మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

- బీఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి
- కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోతాం
- మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం